క్లుప్తంగా

స్వర్ణాంధ్రలో డేటా స్ట్రక్చర్స్ ఇన్ జావా పుస్తకావిష్కరణ



స్వర్ణాంధ్రలో మెకానికల్ ఇంజినీరింగ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ

నరసాపురం రూరల్: ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకునేందుకు డేటా స్ట్రక్చర్స్ ఇన్ జావా పుస్తకం ఎంతగానో దోహదపడుతుందని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇంజినీరింగ్ విద్యలో అపార అనుభవం కలిగిన సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడి డాక్టర్ పమిడి శ్రీనివాసులు, అమెరికాలో ఆపిల్ కంపెనీలో టెక్నికల్ రీడర్‌గా పనిచేస్తున్న చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, పాలకవర్గ సభ్యులు అద్దాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

నరసాపురం రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ కె.గోవిందరాజు, ఎస్సై కె.వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు కేంద్ర బలగాలతో సుమారు 100 మంది కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరేపాలెం కొత్తపాలెం, పాతఊరు, నవుడూరు గరువు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. కొత్తపాలెం గ్రామ సెంటర్ నుంచి ప్రధాన రహదారి మీదుగా పోలీసు కవాతు కొనసాగింది. కార్యక్రమంలో నరసాపురం రూరల్ ఎస్సై గురయ్య, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ జర్నైల్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ రామన్‌జీ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీజనార్దన స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం



పెనుగొండ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యులు

పెనుగొండ: క్షేత్ర పాలకుడు లక్ష్మీ జనార్ధనస్వామి ఆలయం నూతన పాలకమండలి చైర్మన్‌గా సత్తి సత్యనారాయణ రెడ్డి(బాబు) శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలక మండలి ట్రస్టీలుగా కవురు సాయిబాబు, ఎచ్చెర్ల మహాలక్ష్మీ, ఉల్లపల్లి లక్ష్మీ, పోడూరి వెంకట అప్పారావు, యాళ్ల మంగారత్నం, కాజా రాఘవులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, ఉప సర్పంచ్ ఆకిశెట్టి వరలక్ష్మీ చంటి, ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం కీలకంగా పని చేయాలి

పాలకొల్లు అర్బన్: ఓటర్లను చైతన్యవంతులను చేయడంలో విద్యార్థి విభాగం కీలకంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన ఐదుగురికి విద్యార్థి విభాగంలో పదవులు లభించాయి. వీరు శుక్రవారం గుడాల గోపిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అయినపర్తి రాహుల్, జిల్లా కార్యదర్శులుగా మరపట్ల ప్రవీణ్, కట్టమంచి సురేష్, సహాయ కార్యదర్శులుగా నక్కవరపు సత్యనారాయణ, కవురు సురేష్‌లను గుడాల గోపి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని 11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు, ఆర్‌డీఎస్ఎస్ స్కీంలో కొత్త లైన్లు పనుల నిమిత్తం మెయిన్ రోడ్డు, సూర్యతేజస్ నగర్, సుబ్బారాయుడు గుడి, శంభునిపేట, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డు, కోడిగట్టు తదితర ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

పెనుగొండ: ప్రకృతి వ్యవసాయంపై చినమల్లంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం మండల సమాఖ్య, సర్ఫ్, కృషిల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవధాన్యాలు, సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కృషి సఖిల, శ్రీలక్ష్మీ, రామలక్ష్మి, మహాలక్ష్మి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీవాసుల కోసం వంతెన నిర్మాణం



పాలకొల్లు అర్బన్: పెంకుళ్లపాడు వద్ద టిడ్కో గృహాల సముదాయాల వద్ద చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి



యలమంచిలి: వాటర్ ట్యాంకు ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

పాలకొల్లు అర్బన్: పట్టణ పేదల కోసం నిర్మించిన టిడ్కో కాలనీ ప్రజల అవసరాలు తీర్చడం కోసం నరసాపురం-నిడదవోలు ప్రధాన పంటకాలువపై రూ.50 లక్షలతో వంతెన నిర్మిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. పాలకొల్లు పట్టణ శివారు పెంకుళ్లపాడు వద్ద శుక్రవారం వంతెన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. కాలనీ సందర్శనకు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి వచ్చినప్పుడు టిడ్కో కాలనీ వాసులు వంతెన కావాలని కోరడంతో ఆయన అత్యవసరంగా భావించి సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ వంతెనకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. అలాగే టిడ్కో గృహాలు కూడా త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేసవిలో పనులు కొంతమేర పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ వంతెన పూర్తయితే కాలనీ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా సులువుగా ప్రయాణించవచ్చన్నారు. సీఎం జగన్ పేదల కోసం పనిచేసే వ్యక్తి అని రానున్న ఎన్నికల్లో ఆయనకు అండగా నిలవాలని ప్రసాదరాజు కోరారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ టిడ్కో కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు అత్యవసరంగా విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. అలాగే స్థానికులు కోరిన మీదట వంతెన మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. పనిచేసే వ్యక్తులను గుర్తించాలన్నారు. మోసం చేసి, మాయ మాటలు చెప్పి, డ్రామాలు ఆడే వ్యక్తులకు ఓటు అనే ఆయుధం ద్వారా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాలా దేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, వైసీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అడబాల వెంకటరమణ, చినిమిల్లి గణపతిరావు, ధనాల శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్, జోగాడ ఉమామహేశ్వరరావు, వడ్లపాటి సురేష్, అల్లు మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు

యలమంచిలి: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. జల్ జీవన్ మిషన్ నిధులు రూ.41 లక్షలతో మేడపాడులో, రూ.26.10 లక్షలతో యలమంచిలిలో నూతనంగా నిర్మించిన అదనపు వాటర్ ట్యాంకులను శుక్రవారం ఆయన వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు సైతం సురక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలోను అదనపు వాటర్ ట్యాంకులు, నూతన పైపులైన్స్ వేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు, వర్గాలకు, కులాలకు అతీతంగా తనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారన్నారు. ప్రజలు కూడా మంచి ఆలోచన చేసి కులాలకు అతీతంగా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ మేడపాడు, యలమంచిలి సర్పంచ్‌లు గంటా శాంతకుమారి, బర్రే మేరీ ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు గుర్రాల వెంకట్రావు, గుబ్బల వాసు నాయకులు అడబాల వెంకటరమణ, ఉచ్చుల స్టాలిన్, చివటపు నాగేశ్వరరావు, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, మోకా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి బాసటగా నిలవాలి



బాడవలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: పనిచేసే ప్రభుత్వానికి ప్రజలంతా బాసటగా నిలవాలని బాడవ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. చెప్పాడంటే..చేస్తాడంతే కరపత్రాలను వారు ఇంటింటికీ పంచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలన్నీ మళ్లీ వలంటీర్ల ద్వారా మీ ఇంటికి చేరాలంటే తప్పనిసరిగా ఫ్యాను గుర్తుకు ఓటేయాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఇలపకుర్తి నరసింహారావు (పండు), వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వినుకొండ చిన్న, ఏనుగువానిలంక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు గవర చంద్రరావు, గెల్లు చంద్రరావు, ఇంటి కల్యాణ్, గెల్లు గణపతి పాల్గొన్నారు.

ప్రసూతి వైద్య సదుపాయాలు వినియోగించుకోవాలి

నరసాపురం: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ సుప్రియ సూచించారు. శుక్రవారం క్లస్టర్ పరిధిలోని స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు.

మహిళా సాధికారత సీఎం జగన్‌తోనే సాధ్యం



ఆచంటలో మహిళలతో నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఉమాబాల

పెనుగొండ: నిష్పక్షపాతంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మహిళా సాధికారత సాధ్యమని నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త గూడూరి ఉమాబాల అన్నారు. శుక్రవారం ఆచంటలో కొరు పాలెం, బాలంవారి పాలెం, రావిగుంటల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉమాబాలకు నీరాజనం పలికి, అండగా నిలుస్తామంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ పెత్తందార్లుకే పట్టం కడుతుంటే, సీఎం జగన్ సామాన్యులకు పట్టం కడుతున్నారనడానికి నరసాపురం పార్లమెంటు స్థానానికి బీసీ కులానికి చెందిన సాధారణ మహిళనైన తనకు కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. మహిళలకు సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాన్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే సంక్షేమ లబ్ధిని అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. చంద్రబాబు మాటలకు మహిళలు మోసపోవద్దన్నారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ చేయకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. అయితే 2019లో హామీ ఇచ్చి పూర్తి రుణమాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మరింత సంక్షేమం అందాలంటే మహిళలు అందరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలన్నారు. ఆచంటలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, మరోసారి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణ వేణి, వైఎస్సార్‌సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, నాయకులు కుక్కల కిరణ్, దొమ్మేటి రాంబాబు, కాండ్రేకుల కనకం, కేతా తాతారావు, కోళ్ల రాజారావు, కంకటాల వెంకటేశ్వరరావు, కేతా చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నతో జనం–గోపన్నతో మనం

పాలకొల్లు అర్బన్: పేద, మధ్య తరగతి వర్గాల ఆర్థిక అవసరాలు తీర్చడం కోసం 125 సార్లు సీఎం జగన్ బటన్ నొక్కి సంక్షేమ ఫలాలు అందించారని, ఆయన కోసం మనం రెండు సార్లు బటన్ నొక్కి మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుందామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలోని బ్రాడీపేట 2వ వార్డులో శుక్రవారం జగనన్నతో జనం–గోపన్నతో మనం కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంటింటికీ వెళ్లి నవరత్నాల పథకాలు ఎలా అందుతున్నాయో? తెలుసుకుని సీఎం జగన్‌కి అండగా నిలవాలని కోరారు. వృద్ధులు, మహిళలు నవరత్నాల పథకాలపై పూర్తి సంతృప్తిగా ఉన్నట్లు గుడాల గోపి వద్ద అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని గుడాల గోపికి వివరించారు. ఈ సందర్భంగా గోపి విలేకరులతో మాట్లాడుతూ పల్లె, పట్టణ ప్రాంతం తేడా లేకుండా ప్రజలంతా సీఎం జగన్ పాలనపై పూర్తి నమ్మకంతో ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలు, కులాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేసిన ఘనత సీఎం జగన్‌కి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, విప్పర్తి ప్రభాకరరావు, జిల్లా యూత్ అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఈరంకి కాశీ విశ్వనాథ్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మహిళా విభాగం కార్యదర్శి మద్దా చంద్రకళ, సహాయ కార్యదర్శి కర్రా జయసరిత, వార్డు ఇన్‌చార్జ్ ఇజ్జాడ చినబాబు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు నమస్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

సీఎం జగన్‌కు అండగా ఉండాలి



మహిళలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: రాష్ట్రంలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కోరారు. మండలంలోని మల్లిపూడి, ఎస్.ఇల్లిందలపర్రు గ్రామాల్లో శుక్రవారం రంగనాథరాజు ఎన్నికల శంఖారావం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథరాజు మాట్లాడుతూ సీఎం జగన్‌హన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ సమరానికి, అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటింకీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, పెనుగొండ ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటరమణ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఈది అనిత, రాష్ట్ర విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, ఎస్సీసెల్ అధ్యక్షుడు బుర్ర రవికుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ దుర్గాప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షుడు కర్రి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లతో పారదర్శక పాలన

పెనుగొండ: వలంటీర్ల సహకారంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందించారని ఆచంట నియోజకవర్గ వలంటీర్ కన్వీనరు కర్రి అనురాధా జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం పెనుగొండ మండలం దొంగరావిపాలెంలో వలంటీర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వలంటీర్లు మోసపూరిత మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో నెగ్గిపూడి ఎంపీటీసీ సభ్యురాలు పెనుగొండ లక్ష్మీ, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనరు పెచ్చెట్టి జేమ్స్, ఏఎంసీ మాజీ డైరక్టరు జుత్తిగ బాలయ్యలు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సచివాలయ, వలంటరీ వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం దిశగా సీఎం వైఎ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని ఆచంట నియోజకవర్గ వలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ అన్నారు. పోడూరులో శుక్రవారం ఆమె వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. అనురాధ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు, వారి మద్దతుదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాలను అందించేవారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు ఆచంట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయి బాబా, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పోడూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఆచంట నియోజకవర్గ వలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ

కంటి పరీక్షలు తప్పనిసరి

పాలకొల్లు అర్బన్: 40 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని లంకలకోడేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అద్దాల ప్రతాప్‌కుమార్ కోరారు. గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అరట్లకట్ట గ్రామ సచివాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



నరసాపురం రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ డాక్టర్ అచ్యుత అంబరీష్

నరసాపురం రూరల్: పోలింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధిగా అమలు చేయాలని నరసాపురం ఆర్డీఓ డాక్టర్ అచ్యుత అంబరీష్ అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్, ఎంపీడీఓలతో కలిసి నియోజకవర్గ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీస్‌లతో శుక్రవారం ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో తలుపులు, కిటికీలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు దివ్యాంగులకు ర్యాంపు సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికల పరిశీలకులు వస్తున్నారని అన్ని పోలింగ్ స్టేషన్లు తనిఖీలు చేస్తారని సూచించారు.

ఎన్నికల శిక్షణ తరగతులు

పెనుగొండ: ఆచంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు అధ్యక్షతన శుక్రవారం పోలింగ్‌సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. మాక్ పోలింగ్ నిర్వహణ, పలు ఫాంల పూరించే విధానం, ఈవీఎంలపైనా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆచంట తహసీల్దారు పీపీ శెట్టి, ఆచంట ఎంపీడీఓ పి.నరసింహ ప్రసాద్ శిక్షణ శిబిరాన్ని పర్యవేక్షించగా అసెంబ్లీ స్థాయిలో కె.సాయిరెడ్డి, జి.పెద్దిరాజు, ఎం.వెంకట్రావు తదితరులు శిక్షణనిచ్చారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సరోజనీ వెంకటేశ్వరరావు

పెనుగొండ: గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి సచివాలయం పరిధిలోనూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతులకు బాసటగా నిలిచారని ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆచంట సచివాలయం-01లో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సేవల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల్లో సేవలన్నీ ఏర్పాటు చేయడంతో రైతుల బాధలు తప్పాయన్నారు. ఎరువులు, పురుగు మందులతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో రైతులకు మాజీ మంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో శెట్టి బలిజ కార్పొరేషన్ డైరక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఉప సర్పంచ్ అద్దాల పెద్దిరాజు, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, పార్టీ నాయకులు కుక్కల కిరణ్ కుమార్, కామన హరిబాబు, నెక్కంటి రామలింగేశ్వరరావు, నంబూరు రాజా, కేతా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో అడ్మిషన్ల బ్రోచర్ విడుదల



అడ్మిషన్ల బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: విద్య కోసం కళాశాలకు రండి ఉద్యోగునిగా వెళ్లండి అనే నినాదంతో ఈ సంవత్సరం అడ్మిషన్ల బ్రోచర్ విడుదల చేస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి మాట్లాడుతూ డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఆరో సెమిస్టర్‌లో ఆరు నెలలు వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ సౌకర్యం కల్పించి తద్వారా ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ బీవీ రాఘవయ్య, అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ వంశీ, అడ్వకేట్ ఆర్ ఎస్ కరుణాకరరావు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పెనుగొండ: విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కళాశాల లక్ష్యమని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీపీ అప్పారావు అన్నారు. వడలిలో పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. 50 సంవత్సరాలుగా కళాశాల ఆధ్వర్యంలో సమాజ సేవ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దరాజు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీ బాబీ, కార్యదర్శి ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.